


షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 3 సంచిక : 24 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 05 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 24 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 25 January 2026 PAGES : 8 PRICE : 3/-

## భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గొచ్చు.. అమెరికా మంత్రి హింట్



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 24)**

భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది . అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ సూచనప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అదనపు సుంకాలు (25 శాతం) విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమెరికా కు భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు అమలవుతున్నాయి. స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..“రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు విధించాం. అయితే రష్యా చమురు కొనుగోళ్లను భారత్? తగ్గించు కుంది. అది భారీ విజయం. ఇప్పటికీ టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని నేను -మిగతా 2లో

## ఆ విషయంలో ఎప్పటికీ క్షమాపణ కోరను: శశి థరూర్


**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 24)**

పార్లమెంటులో తాను ఎప్పుడూ పార్టీ నియమావళిని ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పైనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలు ఉన్నాయన్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్?తర్వాత పాకిస్థాన్?ను ఎండగట్టేందుకు విదేశాలకు వెళ్లిన దౌత్యబృందాల్లో థరూర్ ఉన్న విషయం తెలిసిందే. అప్పుడు ఆయన వ్యవహారశైలిపై సొంత పార్టీ నుంచి



విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తన వైఖరిని సమర్థించుకున్నారు. ఈ విషయంలో ఎప్పటికీ క్షమాపణ కోరబోనన్నారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు ముందు రాసిన ఆర్టికల్ గురించి ప్రస్తావించారు. ఒక రచయితగా పహల్గామ్ గురించి ఆర్టికల్ రాశానన్నారు. ఉగ్రదాడులకు తగినవిధంగా సైనిక ప్రతిస్పందన ఉండాలని స్పష్టంచేసినట్టు తెలిపారు. అభివృద్ధిపై దృష్టి సారించిన భారత్.. పాక్‌తో దీర్ఘకాల ఘర్షణలకు వెళ్లకుండా ఉగ్రశిబిరాలను లక్ష్యంగా పెట్టుకోవాలని రాసినట్లు వెల్లడించారు. ఆర్టికల్?లో తాను చెప్పిన్నట్లుగా.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయడం ఆశ్చర్యపరిచిందన్నారు. దేశ భద్రత అంశంలో మనకు మనదేశమే ప్రాధాన్యమన్నారు.

## స్వచ్ఛాంధ్ర మన జీవన విధానం కావాలి: చంద్రబాబు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 24)**

ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు.“మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశాం. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది .

మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తాం. చెత్త నుంచి కరెంట్ తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయి. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నాం. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తువులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్‌గా తయారు చేశాం. ఇప్పుడు ఓడిఎఫ్? ప్లస్? దిశగా వెళ్తున్నాం” అని చంద్రబాబు అన్నారు.

గత ఐదేళ్లూ దోపిడీనే.. గత ఐదేళ్లలో శాండ్, మైన్, వైన్.. అన్నింట్లోనూ దోపిడీనే సాగిందని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆఖరికి శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదంలో నెయ్యి కూడా కల్తీనేనని అన్నారు. తానేదో క్రెడిట్ చోరీ చేస్తున్నానని జగన్ విమర్శిస్తున్నారని, పద్ధతిలేని రాజకీయాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. బ్లాక్?మెయిల్ రాజకీయాలు చేసిన వారు కూడా నీతులు మాట్లాడతారా అని ప్రశ్నించారు.

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

**ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి**

**యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ**

**వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి**

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 24)**



భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్?గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్?గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉంది: కందుల దుర్గేశ్

**బాలికల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్న కందుల దుర్గేశ్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జనవరి 24)**

సమాజంలో బాలికల భద్రత, వారి చదువు, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నిడదవోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ‘జాతీయ బాలికా దినోత్సవం’ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడపిల్లలను కేవలం కాపాడుకోవడమే కాదు, వారిని ఉన్నత విద్యావంతులుగా, ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులు, సమాజం అందరిపైనా ఉందన్నారు.బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు వంటి వాటికి గురికాకుండా కాపాడటం అత్యంత కీలకమని చెప్పారు. బాలికల హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు మాత్రమే కాదు... అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా భాగస్వాములేనని మంత్రి గుర్తు చేశారు.

బాలికల భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరించారు.

## చంద్రబాబు నగరి పర్యటనపై రోజా విమర్శలు

## నగరిలో చంద్రబాబు డబ్బా కొట్టుకున్నారన్న రోజా



**ఇక్కడ అభివృద్ధి పనులన్నీ వైసీపీ హయాంలోనే జరిగాయని వ్యాఖ్య**

**చంద్రబాబు అబద్ధాలు వినలేక ప్రజలు దూరంగా ఉన్నారని ఎద్దేవా**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 24)**

నగరి నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే పనితీరు పూర్తిగా శూన్యమని మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు చేశారు. స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నగరిలో పర్యటించిన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

నగరిలో కల్యాణమండపం, సబ్?స్టేషన్, పాలిటెక్నిక్ కళాశాల, పార్కు, షాదీ మహల్ వంటి అభివృద్ధి పనులన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని రోజా తెలిపారు. పేదలకు ఇళ్ల మంజూరు సహా అనేక సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వమే అందించిందని చెప్పారు.

“నగరిలో సీఎం చంద్రబాబు డబ్బా కొట్టుకోవడం తప్ప నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర, అరాచక ఆంధ్రగా మార్చేశారు” అంటూ రోజా మండిపడ్డారు. చంద్రబాబు -మిగతా 2లో

## బాలికలే భవిష్యత్ దీపికలు నారా లోకేశ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 24)**

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలే భవిష్యత్ దీపికలని పేర్కొన్నారు. ‘సరైన నైపుణ్యాలు, అవకాశాలు కల్పిస్తే బాలికలు ఆకాశమే హద్దుగా రాణిస్తారు. వారి హక్కులు, విద్య, భద్రత కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. బాలికలపై వివక్షను విడనాడదాం.. వారికి సమాన హక్కులు కల్పిద్దాం” అని లోకేశ్ అన్నారు.

## పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలి: హోంమంత్రి అనిత

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 24)**

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తేగాడ మోడల్ స్కూల్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో



హోంమంత్రి అనిత పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానం కావాలని విద్యార్థులు కోరగా.. ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులతో కలిసి హోంమంత్రి కేక్‌కట్‌చేశారు. చిన్న పొరపాట్ల వల్ల విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. పిల్లలకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేశ్? విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గొచ్చు.. అమెరికా మంత్రి హింట్

అనుకుంటున్నాను” అని సుంకాల తొలగింపు గురించి పరోక్షంగా వెల్లడించారు. కొన్నిరోజుల క్రితం అమెరికా వాణిజ్యమంత్రి హెవార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ.. భారత్‌తో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ నేరుగా మాట్లాడేందుకు నిరాకరించడమే కారణం అని చెప్పారు. ఇలా కొన్ని రోజుల వ్యవధిలోనే ఇరువురు మంత్రులు భిన్నమైన వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## చంద్రబాబు నగరి పర్యటనపై రోజా విమర్శలు నగరిలో చంద్రబాబు డబ్బా కొట్టుకున్నారన్న రోజా


నాలుగుసార్లు సీఎం అయినా నగరికి ఏమీ చేయలేదని, గాలి ముద్దుకృష్ణమ నాయుడు చేసిన అభివృద్ధి కూడా శూన్యమేనని విమర్శించారు. వైసీపీ పాలనలో వందల కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. పవర్?లూమ్ కార్మికులకు జగన్ ఇచ్చిన సహాయాన్ని మించి, ఇంకెవరూ అంత సహాయం అందించలేదని అన్నారు. ఉచిత కరెంట్ ఇస్తామని జీవో ఇచ్చి చంద్రబాబు కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. టెక్స్?టైల్ పార్క్ విషయంలో కూడా మాట తప్పారని అన్నారు.

నగరి ఆసుపత్రి పర్యటనకు సీఎం వెళ్లకపోవడం వెనుక అది జగన్ హయాంలో నిర్మించిందేనన్న భయమే కారణమని రోజా వ్యాఖ్యానించారు. ఏ అభివృద్ధి చేయని ఎమ్మెల్యే భాను ప్రకాశ్ ను కూడా బాగా పనిచేశారని పొగడడం విడ్డూరమని అన్నారు. చెరుకు రైతులు, మామిడి రైతులను చంద్రబాబు సర్వనాశనం చేశారని ఆరోపిస్తూ... నగరి ప్రజలు సీఎం అబద్ధాలు వినలేకనే దూరంగా ఉన్నారని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు








(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 24)

మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయాన్ని శనివారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సందర్శించారు. మహోత్సవాల్లో భాగంగా రథసప్తమి సందర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, రథం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. పోలీస్ అధికారులతో పాటు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవానికి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సుమారు 350 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో పోలీసులు, ఫైర్ ఇంజన్, అంబులెన్స్ సిబ్బంది ఉంటారని తెలిపారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించామని చెప్పారు. భక్తులు పోలీస్ వారికి సహకరించి, వారి సూచనలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనంతరం రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రథోత్సవం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యల పై పలు సూచనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో దేవాలయ పరిసరాలు, రథం వద్ద, ప్రధాన రహదారులు మరియు ప్రవేశ నిష్క్రమణ మార్గాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల పై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది విధుల్లో అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ సుబ్బారావు, వైపాలెం సీఐ అజయ్ కుమార్, కనిగిరి సీఐ శ్రీనివాసులు, కంభం సీఐ మల్లికార్జునరావు, గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్, త్రిపురాంతకం సీఐ అస్సాం, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో బ్రహ్మం గారి నివాసం ప్రభుత్వ నిర్లక్ష్యం పై ఆగ్రహం

### పోతిరెడ్డి నాగార్జునరెడ్డి

(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జనవరి 24)



కాలజ్ఞానం రచించి భూత, భవిష్యత్తు, వర్తమానశీ గురించి తెలియజేసిన కలియుగ ప్రత్యక్ష దైవం వీరబ్రహ్మేంద్ర స్వామి నివసించిన చారిత్రక గృహాన్ని వెంటనే పునరుద్ధరించాలని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. బ్రహ్మం గారి మఠంలో స్వామి వారు నివసించిన గృహం గత సంవత్సరం కురిసిన అధిక వర్షాల కారణంగా పూర్తిగా శిథిలావస్థకు చేరిందని ఆయన తెలిపారు. అప్పట్లో ప్రభుత్వ అధికారులు వచ్చి పరిశీలించి పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి వెళ్లారని, కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు బ్రహ్మంగారిమఠానికి వచ్చి స్వామి వారి జీవ సమాధిని దర్శించుకున్న అనంతరం, స్వామి నివసించిన గృహాన్ని బయట నుంచే దర్శించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా గృహానికి గేట్లు వేసి లోపలికి అనుమతి నిలిపివేశారని చెప్పారు. గతంలో భక్తులు స్వామివారు స్వయంగా నిర్మించిన ఆ గృహాన్ని సందర్శించేవారని, ప్రస్తుతం ఆ అవకాశం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కలియుగ ప్రత్యక్ష దైవంగా, కాలజ్ఞాన సృష్టికర్తగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధులని నాగార్జున రెడ్డి అన్నారు. వందల సంవత్సరాల ముందే ప్రపంచంలో జరగబోయే విషయాలను కాలజ్ఞానంలో వివరించిన మహానుభావుడని, ఆయన చెప్పిన అనేక విషయాలు నేటి కాలంలో నిజమవుతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు స్వామి వారికి ఉన్నారని తెలిపారు. స్వామి వారి మహిమలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్రహ్మం గారి మఠాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

## పుష్పాలతో డ్రైవర్లకు స్వాగతం



(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 24)

డ్రైవర్ల దినోత్సవం పురస్కరించుకొని బద్వే లు ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రైవర్లు, కండక్టర్లకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ డ్రైవర్లకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డ్రైవర్ అనేవాడు తన వ్యక్తిగత బాధలు, సమస్యలను పక్కనబెట్టి తనపై నమ్మకం ఉంచి ప్రయాణించే ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా కన్ను ఆర్పకుండా వాహనాన్ని నడిపి వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యతను నిర్వహిస్తాడని అన్నారు. అటువంటి డ్రైవర్‌కు చేతులు జోడించి గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలు పాటించాల్సిన విధానం గురించి డ్రైవర్లు, కండక్టర్లకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్ జమాల్ బాషా, డ్రైవర్లు, కండక్టర్లు సహా సుమారు 20 మంది ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి






(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జనవరి 24)

బద్వేలు పురపాలక సంఘ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయనతోపాటు బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్, మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి లు మాట్లాడుతూ “జీరో-గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర” అనే థీమ్‌తో మానవహారం ఏర్పాటు చేసి పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు శుభ్రమైన పరిసరాలు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమం అనంతరం అధికారులు కూరగాయల మార్కెట్ ఎదుట గల పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి పరిశుభ్రత నిర్వహణపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా శానిటేషన్ సదుపాయాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర చాలా కీలకం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

నగర అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర చాలా కీలకమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఒంగోలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం నందు పారిశుధ్య కార్మికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల పనితీరు వలన మెంథా తుఫాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కున్నాం అని అన్నారు. పారిశుద్ధ కార్మికులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని బరోసా ఇచ్చిన ఆయన ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తన సొంత నిధులతో పారిశుద్ధ కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. పారిశుద్ధ కార్మికులుగా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపిన ఆయన ప్రజలు హర్షించే విధంగా పనితీరు ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల నాలుగో శనివారం నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే స్వచ్ఛ అవార్డులలో గతంలో ఒంగోలు నగరపాలక సంస్థ జి ప్లస్ అవార్డు సాధించిందని గుర్తు చేశారు. ఇంటింటికి వెళ్తున్న పారిశుధ్య సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పారిశుద్ధ కార్మికులచే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్లు, మున్సిపల్ ఇంజనీర్ ఏసయ్య, మెడికల్ అధికారి వైష్ణవి, శానిటరీ సూపర్వైజర్ పిచ్చియ్య, బండారు మదన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
25.01.26    ఆదివారం


## గోనసపూడి సర్పంచ్ కి అరుదైన గౌరవం గవర్నర్ ఎట్ హోంకు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 24)

అభివృద్ధి పథంలో అగ్రగామిగా వున్న చిన్నగంజాం మండలంలోని గోనసపూడి గ్రామనికి అరుదైన గౌరవం దక్కింది. జనవరి 26న రిపబ్లిక్ డే పురస్కరించుకుని అమరావతిలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో భాగంగా అంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో జరగనున్న గవర్నర్ ఎట్ హోంలో పాల్గొనవలసిందిగా గోనసపూడి సర్పంచ్ విక్రమ్ దీప్తి నారాయణరావుకు ఆహ్వానం అందింది. శనివారం సర్పంచ్ విక్రమ్ దీప్తి నారాయణరావు మాట్లాడుతూ కోన్నాళ్ళుగా ప్రజలు, గ్రామస్తులు, విద్యార్థులకు తాను, తన కుటుంబ సభ్యులు స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న సేవలు, పేద విద్యార్థులకు చేస్తున్న సహకారంకి ఈ గౌరవం దక్కిందని భావిస్తున్నట్లు తెలిపారు. ఇది తనకు దక్కిన గౌరవం అని, సేవలను మరింత ముందుకు తీసుకు వెళతానని తెలిపారు.

# పరిశ్రమల స్థాపనకు తోడ్పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వ సహకారం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 24)

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో గతేడాది నవంబర్ విశాఖపట్నంలో జరిగిన పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో ప్రకాశం, మార్కాపురం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయులు చేసుకున్న పారిశ్రామిక వేత్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో సిబిజీ ప్లాంట్స్ ఏర్పాటుకు భాగస్వామ్య పెట్టుబడుల సదస్సులో ప్రభుత్వం తో ఒప్పందం చేసుకున్న అతిరథ్ హెూల్డింగ్స్ సంస్థ చైర్మన్ బాలకృష్ణన్‌తో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా గుండ్ల సముద్రం, చీమకుర్తి, దర్శి, పొదిలి ప్రాంతాలలో 20 టన్నుల కెపాసిటీ గల సిబిజీ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు, ప్రాజెక్టుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సహాయ, సహకారాలు ఉంటాయని, త్వరితగతిన ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు పనులు వేగవంతం చేయాలని కోరారు.



అదే విధంగా ప్రకాశం, మార్కాపురం జిల్లాలో నెలకొల్పే సిబిజి పరిశ్రమలకు సంబంధించిన పారిశ్రామిక వేత్తలతో పరిశ్రమలకు అనుకూలంగా ఉండే భూముల సమాచారం అందించాల్సిందిగా కనిగిరి, మార్కాపురం ఆర్‌డిఓలను కలెక్టర్ ఆదేశించారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వారు దొనకొండలో 1400 ఎకరాలలో ఏర్పాటు చేసే పరిశ్రమకు సంబంధించిన భూములను త్వరితగతిన పరిశీలించి వారికి అందించాల్సిందిగా ఏపిఐఐసి అధికారులను ఆదేశించారు. నెడ్‌క్యాప్ వారిని నోడల్ అధికారులుగా నియమించి పరిశ్రమలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అయినా వెంటనే అందించాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇక నుంచి జిల్లాలో ఏర్పాటు చేయబోయే పరిశ్రమల కు సంబంధించి ప్రతి 10 రోజులకు ఓ పర్యాయం ప్రత్యేక సమీక్ష నిర్వహించి త్వరితగతిన ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.



పరిశ్రమలు నెలకొల్పే పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం నుంచి ఏ అవసరం ఉన్నా వెంటనే వాటిని పరిష్కరించి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు తమ అధికారులు వేగంగా పని చేస్తారన్నారు. ఎలాంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అతిరథ్ హెూల్గిండ్స్ సంస్థ చైర్మన్ బాలకృష్ణన్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ చంద్రశేఖర్, భారత్ డైనమిక్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ, ఎపి సన్‌రైజ్ ఎనర్జీ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ, ఎస్‌హెచ్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ, సూర్య స్టోన్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్, శ్రీ కామాక్షి బయో గ్యాస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు, జిల్లా పరిశ్రమల కేంద్రం ఏపిఐఐసి, నెడ్‌క్యాప్ కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

# వెండి రథోత్సవం, గణతంత్ర వేడుకలను జయప్రదం చేయాలి



### మార్కాపురం ఎమ్మెల్యే కందుల, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 24)

ఈ నెల 25వ తేదీన ఆదివారం మార్కాపురం పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి రథ సప్తమి మహెూత్సవం సందర్భంగా 7 రథాల పై భక్తులకు కనువిందు చేస్తారని, ప్రత్యేకంగా వెండి రథంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు భక్తులకు కను విందు చేస్తారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వారిరువురు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రథ సప్తమి సందర్భంగా జరిగే కార్యక్రమాలకు మార్కాపురం నియోజకవర్గ, మార్కాపురం జిల్లా ప్రజలు వేలాదిగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ నెల 26వ తేదీన గణతంత్ర వేడుకల సందర్భంగా మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత వచ్చిన గణతంత్ర వేడుకలను మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ కాలేజీలో అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. దీనికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజలు విచ్చేసి కార్యక్రమాన్ని తిలకించి జయప్రదం చేయాలని ఆయన కోరారు. (తరువాయి 4లో...)

# అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన బాబు ఎన్నికల హామీలు ఏమయ్యాయి?

### చంద్రబాబు మాటల గారడి
### వెలుగొండ పూర్తి చేస్తేనే మార్కాపురం అభివృద్ధి
### భోగాపురం ఎయిర్‌పోర్టు బాబు చేశాడా?
### విశాఖపట్నం వైసీపీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 24)

అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి ఎన్నికల హామీలను విస్మయించడం సిగ్గుచేటని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ విశాఖపట్నం పరిశీలకులు కదిరి బాబురావు విమర్శించారు. పామూరు రోడ్డులోని ఆయన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతికి వేల కోట్లు ఖర్చు పెడుతూ పేదల సంక్షేమాన్ని గాలికొదిలేశారన్నారు. గన్నవరం (తరువాయి 4లో...)



# బావి తరాల భవిష్యత్ గురించి ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



### ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ చేయడమే లక్ష్యం
### రాష్ట్రంలో ఒక మంచి వాతావరణం సృష్టించడం జరుగుతుంది
### రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్
### జిల్లాలో పెద్ద ఎత్తున పర్యాటక అభివృద్ధి
### జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులు నిర్మాణాలు
### ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

(షణ్ముఖ వెలుగు, రేపల్లె, జనవరి 24)

ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జిల్లాలో నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమంలో బాగంగా 4 వ శనివారం ఉదయం బాపట్ల జిల్లా, రేపల్లె మండలం కేంద్రం నందు ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందునిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి మల్లిఖార్జున, బాపట్ల ఎంపి, లోక సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌తో కలసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వచ్ఛందంగా ఉంచాలని ప్లాస్టిక్ రహిత ఆంధ్ర ప్రదేశ్ చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛంద్ర ఉంచాలని ఉద్దేశంతో 2025 జనవరి నుండి రాష్ట్రములో ప్రతినెల మూడో శనివారంను స్వచ్ఛందర (తరువాయి 4లో...)

# ఇంటి పన్నుల వసూళ్ళే ప్రధాన లక్ష్యం

### ప్రతి రోజు ప్రతి సచివాలయం రూ.50 వేలు వసూళ్ళే టార్గెట్
### నగర పంచాయతీ అభివృద్ధి కోసమే కఠిన నిర్ణయం
### సాగర్ కుళాయి కనెక్షన్ కావాల్సి వారు రూ.6000 చెల్లించాలి
### నగర కమిషనర్ ఏ మారుతీరావు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 24)

పొదిలి నగర పంచాయితీ అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ బకాయిలు ఉన్న ఇంటి పన్నులను వెం టనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ ఏ మారు తీరావు తెలిపారు. శనివారం కమిషనర్ కార్యాల యంలో పట్టణంలోని అన్ని సచివాలయ సిబ్బందితో ఆయన ఇంటి పన్నుల వసూళ్ళు, ఇతర అంశాల పై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి సచివాలయ సిబ్బంది ప్రతి నిత్యం రూ.50 వేలు ఇంటి పన్నులు వసూలు చేయడం గాని 40 రశీదులు తీయాలని సూచించారు. (తరువాయి 4లో...)



# బావి తరాల భవిష్యత్ గురించి ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు














స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడ ఒకచోట స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. బావి తరాల భవిష్యత్ గురించి ఆలోచించే ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడుని, రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఒక మంచి వాతావరణం సృష్టించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు చేయడం కూటమి ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారంగా పెన్షన్లు పెంచడం జరిగిందని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని, డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, పోలీసు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రేపల్లె నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యంపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ఆములు పరచడం జరిగిందని అప్పుడు ఈ కార్యక్రమాని ఇతర రాష్ట్రాల్లో కూడా అములు చేయడం జరిగిందని తెలిపారు. ప్లాస్టిక్, ఇనుము, హాస్పిటల్ నుంచి వచ్చే వేస్టేజ్ వల్ల ఆరోగ్యానికి మంచిది కాదని తెలిపారు. వేస్టేజ్ వల్ల ఆదాయం వచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రములో స్వచ్ఛ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా వేస్టేజ్‌ని వివిధ రకాలుగా ఉపయోగించి ఆదాయం వచ్చే విధంగా ముఖ్యమంత్రి ఆలోచించారని తెలిపారు. పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ రథాల ద్వారా చెత్త, వేస్టేజ్‌ని సేకరించే సమయంలో ప్రజలు రోజు వారు ఉపయోగించుకోని వస్తువులను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. రేపల్లె నుండి తెనాలి వరకు రెండవ రైల్వే లైన్ నిర్మాణానికి, రేపల్లె నుండి బాపట్ల వరకు నాలుగు లైన్ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకు రావడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రేపల్లె నియోజకవర్గం పరిధిలో ఉన్న బౌద్ధ స్తూపం పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి, వివిధ దేశాల నుండి వచ్చే బౌద్ధ మతస్థులు కోసం మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం రూ. 20 కోట్లు నిధులు మంజూరు కు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపడం జరిగిందని తెలిపారు. రేపల్లె నియోజకవర్గంలో అన్ని విధాలుగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి నెల3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ కొత్త సంవత్సరంలో జీరో గ్యాస్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న వేస్టేజిని కాల్వలలో వేయడం వల్ల అంత సముద్రం నీటిలో కలుస్తుందన్నారు. దీనివల్ల చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు ఇబ్బంది కలిగించడంతో పాటుగా సముద్ర ప్రాంతాలను కలుషితం జరుగుతుందని, జిల్లాకు వచ్చే పర్యాటకులకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ మల్లి కార్జున మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రంతో పాటు మన చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవలన్నారు. అప్పుడే మన ప్రాంతం, మన జిల్లా, మన రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పరిశుభ్రత నిర్వహణపై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను మంత్రి, ఎంపీ, ప్రత్యేక అధికారి, కలెక్టర్ చేతుల మీదుగా కార్మికులను ఘనంగా సన్మానించారు. మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా, బాల్య వివాహాల పై నిర్వహించి పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు,మరియు ఆడపిల్లలను కనిన తల్లులకు మొక్కలను మంత్రి అందజేశారు. అంతకుముందు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రేపల్లె మండల కేంద్రం రామలక్ష్మి థియేటర్ రోడ్డు నుండి ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని వారు ప్రారంభించారు. అనంతరం డిగ్రీ కళాశాల ఆవరణలో మంత్రి, ఎంపీ, ప్రత్యేక అధికారి కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోయడం జరిగింది. కళాశాల ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేసిన స్వచ్ఛ రథాలను మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగమ్మ, రేపల్లె మండలం ఆర్డీఓ యన్ రామలక్ష్మి, డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డ్వామా పి డి విజయలక్ష్మి, డిపిఓ బి సి సంక్షేమశాఖ డి డి శివలీలా, డిఆర్డీఏ పి డి సింగయ్య, సిపిఓ ఏ ఎస్ రాజు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, కళాశాలలు, పాఠశాలలకు చెందిన బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 24)

కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. అధికారులతో అక్కడే సమావేశమయ్యారు. ఏర్పాట్ల పై ఆరా తీశారు. పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మార్గం నిర్దేశం చేశారు. జిల్లాలో జరిగే వేడుకలు వైభవంగా ఉండాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, అధికారులు, ప్రజలు, చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణమంతా మువ్వెన్నెల జెండాలు రెపరెపలాడాలని, అందుకొరకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అతిథులు, చిన్నారులకు స్నాక్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో ప్రగతిని చాటేలా శకటాలు, స్టాల్స్ ప్రదర్శన ఉండాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్‌ఓ జి గంగాధర్‌గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నేడు బద్వేల్‌లో ర్యాలీ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 24)

16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బద్వేల్ పట్టణంలో అవగాహన ర్యాలీతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఓటర్ నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ స్కూల్ నుంచి ప్రారంభమవుతాయని బద్వేల్చేసినట్లు నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్లు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నత అధికారులు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొని నాలుగు రోడ్ల కూడలి మీదుగా బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం మళ్లీ నాలుగు రోడ్ల కూడలి వద్ద 16వ జాతీయ ఓటర్ దినోత్సవం థీమ్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, బద్వేల్ నందు తదుపరి కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## ఇంటి పన్నుల వసూళ్ళే ప్రధాన లక్ష్యం



పొదిలి అభివృద్ధికి సిబ్బంది నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణంలో అనధికారికంగా ఉన్న సాగర్ కనెక్షన్‌లను రెగ్యులరైజ్ చేసుకోవాలని కోరారు. గతంలో రూ.10,500 చెల్లించే వారని దానిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు రూ.6,000 కు తగ్గించడం జరిగిందన్నారు. పట్టణంలో సుమారు 4000 కనెక్షన్లు అనధికారికంగా ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. వారందరూ త్వరితగతిన రూ.6 వేలు చెల్లించి కనెక్షన్‌లను రెగ్యులరైజ్ చేసుకోవాలని కోరారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిలను త్వరగా చెల్లించి మున్సిపాల్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. మున్సిపాల్టీలో నిధులు ఉంటే అభివృద్ధి దానంతటదే జరుగుతుందన్నారు. ప్రజలు కూడా మున్సిపల్ అధికారులకు సహకరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తేవాలన్నారు. తాను గత 12 సంవత్సరాలకు పైగా పొదిలి పట్టణంలోనే వివిధ హోదాల్లో పని చేశానని ఇక్కడి ప్రజలు ఎదుర్కొనే సమస్యలు అన్నీ తెలుసన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, అదే సమయంలో ప్రజలు కూడా మున్సిపాల్టీకి చెల్లించాల్సిన ఇంటి, నీటి పన్ను బకాయిలు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ షెక్షావలి, నగర పంచాయతీ పరిధిలోని 6 సచివాలయాల సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెండి రథోత్సవం, గణతంత్ర వేడుకలను జయప్రదం చేయాలి



## అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన బాబు ఎన్నికల హామీలు ఏమయ్యాయి?

ఎయిర్‌పోర్టుకే ప్రయాణీకులు కరువని అలాంటి పరిస్థితుల్లో అమరావతిలో మరో విమానాశ్రయం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్‌పోర్టును అంతా నేనే చేశానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అయ్యిందని, 20 నెలల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణం సాధ్యమా అని ఆయన ప్రశ్నించారు. అమరావతి అభివృద్ధి పేరుతో మళ్ళీ 40 వేల ఎకరాల భూమి తీసుకున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర నిధులన్నీ అమరావతికే ఖర్చు పెడితే రాష్ట్ర ఎలా అభివృద్ధి సాధిస్తుందని ప్రశ్నించారు. విశాఖలో కంపెనీల ఏర్పాటుకు ఎకరా 99 పైసలుకే భూములు లీజుకివ్వడం దారుణమన్నారు. చంద్రబాబు పాలన రాజుల పాలనను తలపిస్తుందని, ప్రజల ఆస్తిని కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ వలన పేద మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనలో సంక్షేమ పథకాలు పేదలకు అందాయన్నారు. కానీ చంద్రబాబు పాలనలో సంక్షేమ క్యాలెండర్ కనిపించలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన నగదు పంపిణీ ఏమయ్యిందని ఆయన ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి, ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ అందక యువత అల్లాడిపోతున్నారన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు వల్ల కూటమి ప్రభుత్వ పాలకులు ఆనందపడతున్నారే గాని నాలుగు నియోజకవర్గాల ప్రజల్లో మాత్రం ఆనందం కనిపించడం లేదన్నారు. మార్కాపురంకు పక్కనే ఉన్న దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపకపోవడం దారుణమన్నారు. మార్కాపురం జిల్లా అభివృద్ధి చెందాలంటే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. తాగు, సాగు నీరు లేని మార్కాపురం జిల్లాతో ప్రజలకు ఏమి మేలు జరుగుతుందని ప్రశ్నించారు. అంతా నేనే చేశాననిపించుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పరితపిస్తున్నాడని, అభివృద్ధి ని విస్మరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కనిగిరికి నిమ్జ్ వస్తుందో రాదో అర్థం కావడం లేదని, ఎంఎస్ఎంఈ పార్కు వలన ఆశించిన మేలు ఉండదన్నారు. రెండూ వస్తేనే కనిగిరి ప్రాంతం అభివృద్ధి సాధిస్తుందన్నారు. దొనకొండలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే పశ్చిమ ప్రాంత ప్రజలకు కొంత మేలు జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరి రమణయ్య, బొట్టు శ్రీను, షేక్ ఫయాజ్, షేక్ షరీఫ్, సాయి, మార్తాల రామిరెడ్డి, ముత్యాల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులుగా ఎం విజయనిర్మల

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 24)

జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా ఎం విజయనిర్మల శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీఎస్ఎస్‌డిసి జనరల్ మేనేజర్‌గా విజయవాడలో పనిచేస్తున్న ఆమెను బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు విజయనిర్మల జిల్లాలో బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం ఆ శాఖ కార్యాలయ సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

# మార్చి నాటికి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ పూర్తి

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 11 వేల విద్యార్థులకు లబ్ధి

## దాతల సాయంతో నియోజకవర్గంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ
## వెయ్యి ఎకరాల్లో సోలార్ ప్యానెల్ పరిశ్రమ ఏర్పాటు
## ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 24)

మార్చి నాటికి అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం పూర్తి అవుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 11 వేల మంది విద్యార్థులకు సైకిళ్లను అందజేయడం లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. విద్యార్థులు చదువుల కోసం రెండు మూడు కిలో మీటర్లు నడిచి వెళ్లడం చూడలేక ఈ ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి వివరించారు. శనివారం నాడు బల్లికురువ మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి.. గ్రామ పంచాయతీ పరిధిలోని సంఘం ప్రాంతంలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆ తరువాత బల్లికురువ మండలానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. అనంతరం కూకట్లపల్లి గ్రామంలోని మండలం పరిషత్ పాఠశాలలో 113 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అంతరం గ్రీవెన్స్ నిర్వహించి స్థానిక ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని, వీలైనంత త్వరగా అర్జీల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. దాతల సహకారంతోనే నియోజకవర్గం వ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాము మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విద్యార్థులు చదువుకు ఆటంకం లేకుండా పాఠశాలలకు చేరుకునేలా ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందని అన్నారు. మార్చి నాటికి నియోజకవర్గంలో మొత్తం 11 వేల సైకిళ్ల పంపిణీని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారి సూచనల మేరకు రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా పూర్తిగా విద్యార్థుల లబ్ధినే లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. విద్య రాజకీయాలకు అతీతమని, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాంలు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని



చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. మెరుగైన విద్యావ్యవస్థ కోసం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల భర్తీ చేపట్టామని, దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యత మరింత మెరుగవుతుందని మంత్రి అన్నారు. అన్ని విద్యాసంస్థల్లో చదువుతున్న అర్హత గల విద్యార్థుల తల్లులకు 'తల్లికి వందనం' పథకం కింద రూ.13 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా తల్లులకు గౌరవం కల్పించడమే కాకుండా, పిల్లల విద్యకు మరింత బలం చేకూరుస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అద్దంకి ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధి దిశగా కీలక అడుగు వేస్తున్నామని, 1000 ఎకరాల్లో సోలార్ ప్యానెల్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. భవిష్యత్తులో ఉద్యోగాల కోసం యువత రాష్ట్రాన్ని విడిచి వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా, ఇక్కడే పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో అసిస్ట్ ఎన్జీఓ అందించిన సహకారం మరవలేనిదని మంత్రి తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి, నిరంతరంగా తోడ్పాటు అందిస్తున్న అసిస్ట్ ఎన్జీఓ సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. తన వంతు బాధ్యతగా కిషోర్ గ్రానైట్స్ సంస్థ ద్వారా వెయ్యి సైకిళ్లు అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రైవేట్ సంస్థలు, దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు.







# బాలుర ఉన్నత పాఠశాలలో

# ఘనంగా పంజాబీ ఫుడ్ ఫెస్టివల్

(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 24)

పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమంలో భాగంగా శనివారం పంజాబీ ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాఫ్ట్ టీచర్ లలిత భారతి ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు పంజాబీ సంస్కృతిని ప్రతిబింబించే వివిధ రకాల సంప్రదాయ ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసి పాఠశాలకు తీసుకొచ్చి ప్రదర్శనకు ఉంచారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, మండల తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి భారతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను ఉపాధ్యాయులు ఐ. పరిమళ జ్యోతి, దేవానందం, ప్రకాష్ జడ్జెస్‌గా వ్యవహరించి పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. పోటీలలో మొదటి బహుమతిని ఆయేషా, అప్సానా, మదీహ, జహీరాభాను గెలుచుకోగా, రెండవ బహుమతిని జోషిక, మహిమ, ఎం పల్లవి, షేక్ సుహాన, సుహాన సాధించారు. మూడవ బహుమతి గురుప్రియ, శ్రీ వల్లి, సుశాంతి, అబ్దుల్ రహమాన్, లక్ష్మీ మనోజ, గంగలకు దక్కింది. విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సొలేషన్ ప్రైజెస్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ అనీషాబేగం, పి ఆర్థర్, ఎం శివప్రసాద్, జి భారతి, తదితరులు కార్య నిర్వహకులుగా వ్యవహరించారు.



# పీవీఆర్‌లో వక్తృత్వ, చిత్రలేఖన, పద్య పాఠ్యాంశాల పై పోటీలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా పివిఆర్ బాలికల హై స్కూల్ నందు జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ శాఖ అధికారిణి సువర్ణ, విద్యాశాఖ అధికారిణి రేణుక వారి సంయుక్త ఆధ్వర్యంలో వక్తృత్వ, చిత్రలేఖన, పద్య పాఠ్యాంశాల పై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ పాల్గొన్నారు. సెక్రటరీ వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధ చట్టం, పోక్సో చట్టం, బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలు వివరించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు జరగడం వలన కలిగే నష్టాలను వాటి ద్వారా వచ్చే శారీరక మానసిక రుగ్మతలను వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక బాలికలకు విద్యాశాఖ ద్వారా అందించబడే సేవలను, విద్యార్థినులకు వున్న ప్రత్యేక అవకాశాలను, ప్రభుత్వం కేజీబీవీ ద్వారా బాలికలకు విద్య అందిస్తున్నామని తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి సువర్ణ ఈ శాఖ ద్వారా అందించే పలు సేవలనుకుటుంబ వ్యవస్థలో లోపాల వల్ల బాలికలు పడే ఇబ్బందులను వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలను, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ద్వారా కలిగే ఉపయోగాలను తెలియపరిచారు. స్టెప్స్ సీఈఓ శ్రీ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ తాను కూడా ఈ స్కూల్ పూర్వ విద్యార్థినే అని వారు చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ అప్పటి పరిస్థితులను ఇప్పుడున్న పరిస్థితులను, బాలికలకు ఉన్న ప్రత్యేక అవకాశాలను వివరించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం న్యాయ మరియు పరివీక్షణ అధికారి బి రత్న ప్రసాద్ 18 సంవత్సరాల లోపు వయసు గల వారికి గల రక్షణ సంరక్షణ అంశాలను వివరించారు. ఒంగోలు సిడిపిఓ కళ్యాణ వర్మ, ఏ సి డి పి ఓ శ్రీమతి వై అంజమ్మ, సూపర్వైజర్ శ్రీమతి అనురాధ, పిచ్చమ్మ, రమాదేవి, ఆదిలక్ష్మి మరియు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం వారు పాల్గొని వారి సేవలను తెలియపరిచారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వారు బాలికలతో బాల్య వివాహ రహిత భారత్ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు బాలికలు ఆటపాటలతో ఆద్యంతం అలరించారు.



# చర్చి కూడలిలో మూడు సింహాలతో కూడిన స్థూపం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

ఒంగోలు చర్చి కూడలిలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న స్తూపం పై నగర పాలక సంస్థ అధికారులతో పాటు చర్చి ప్రతినిధులతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు సమావేశం నిర్వహించారు. నగర పాలక సంస్థ కార్యాలయం నందు చర్చి ప్రతినిధులతో సమావేశం చేపట్టిన స్తూపం ఏర్పాటు పట్ల ఉన్న ఇబ్బందులపై చర్చించారు. ప్రజల మనోభావాలను దెబ్బతినకుండా చర్చి కూడలిలో మూడు సింహాల తో కూడిన స్థూపాన్ని నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. స్తూపం పైన జేఎంబీ చర్చి పేరు ఉండే విధంగా చూడాలని చర్చి ప్రతినిధులు కోరగా అందుకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు, మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# బాల్యవివాహ రహిత సమాజానికి అందరూ కృషి చేయాలి







(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 24)

మండలంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేసి చిన్నగంజాంని బాల్యవివాహరహిత మండలంగా నిలపాలని మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య అన్నారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో మండల ఎంపిడిఓ కె.ధనలక్ష్మి అధ్యక్షతన సిడిపిఓ సులోచన రాణి పర్యవేక్షణలో ఉజ్వల భవిష్యత్తు కోసం ఆడపిల్లల శక్తివంతం చేయటం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోద వీరయ్య, మండల విద్యాశాఖాధికారి అజయ్ బాబు,చిన్నగంజాం ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ సాయి శ్రీ చరణ్ అతిథులగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం బాలికలను అన్న రంగాల్లో ప్రోత్సహించటం అని అన్నారు. ఇప్పుడు అడపిల్లలు బాలురతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు వేళ్ళుతున్నారన్నారు. బాల్య వివాహలపై అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. సిడిపిఓ మాట్లాడుతూ బాలికలకు చిన్న వయసులోనే వివాహలు నిషేధించాలని అన్నారు. బేటి బచావో-బేటి పడావో, పోక్స్ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం గుర్చి తెలియజేసారు. బాలికలను శక్తివంతులుగా చేయాలన్నారు. బాలికలు సమతుల్య ఆహారం తీసుకుంటూ, పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకుంటూ, సంపూర్ణ ఆరోగ్యంగా వుండాలని డాక్టర్ సాయి శ్రీ చరణ్ కోరారు. సమవేశం అనంతరం కేజివిబి విద్యార్థులు బాల్యవివాహం వద్దు అని చక్కటి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ అజయ్ బాబు, సిసి స్వామి, జిల్లా బాలిక పరిరక్షణ విభాగా సిబ్బంది శ్రీ ప్రీయా, రాము, అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్దంకి నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో నాణ్యత, వేగం కీలకం



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 24)

నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఉండకూడదని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులకు స్పష్టం చేశారు. నాణ్యతతో పాటు పనుల్లో జాప్యం కూడా జరగకుండా నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. శనివారం పుట్టావారిపాలెం క్యాంప్ కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ స్థాయిలోని వివిధ శాఖల అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై శాఖల వారీగా సమీక్ష జరిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనసాగుతున్న తాగునీటి పథకాల పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని సూచించారు. పేదలకు మంజూరైన ఇళ్ల స్థలాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో జాప్యం జరగకూడదన్నారు. రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి సదుపాయాలు సమన్వయంతో పూర్తయ్యేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమావేశమైన మంత్రి గొట్టిపాటి ఆర్ అండ్ బి శాఖ పరిధిలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులు నాణ్యమైన సామగ్రితో చేపట్టాలని, దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. పనుల్లో జాప్యం లేదా నాణ్యత లోపం ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. వివిధ సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ హెల్త్ సెంటర్ల నిర్మాణం, మరమ్మతుల పనులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమైన మంత్రి గొట్టిపాటి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కొత్త కనెక్షన్లు, లైన్ అప్‌గ్రేడేషన్ పనులు వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం కేటాయించిన ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఉపయోగపడేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుండే నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

## నియోజకవర్గ స్థాయి అధికారులతో ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష



# పర్యావరణాన్ని పరిరక్షించేదుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 24)

పర్యావరణాన్ని పరిరక్షించేదుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కార్యాలయం నుండి ఎంఎస్ఆర్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రజలు తమకు చెందిన ఖాళీ స్థలాలతో పాటు, పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా నాటిన ప్రతీ మొక్క ఎదిగేంతవరకు బాధ్యత వహించాలన్నారు. యువతతో పాటు ఆసక్తి కలిగిన ప్రజలు విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. వేసవికాలంలో సేద తీర్చుకునేందుకు మొక్కలు పెద్దవిగా మారి ఎంతో ఆసరాగా మారుతాయని అన్నారు. ప్రతీ ఉద్యోగి, వ్యక్తి నిత్యజీవితంలో కొనసాగించే విధులతో పాటు మొక్కలు నాటాలని సంకల్పం తీసుకొని చర్యలు చేపట్టాలని యువతను, ఉద్యోగులను, ప్రజలను కోరారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమీషనర్ పర్వతనేని శ్రీధర్ వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్? వాడకం నిషేధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం కలిగే నష్టాల గురించి ప్రజలు అవగాహన కల్గి ఉండాలన్నారు. ప్లాస్టిక్ బదులు గుడ్డ, నార సంచులను వాడాలని సూచించారు. అనంతరం నాజ్ సెంటర్ వద్ద మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, అటవీ శాఖాధికారి తుమ్మా మహేశ్వరరెడ్డి, మేనేజర్ ఐ ప్రసాద్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాయబ్ రసూల్, ఎస్ఐ మాధవరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మునిసిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల పై అగ్రకులాల దాడిని ఎమ్మెల్యే సాంబశివరావు వక్రీకరించడం భావ్యం కాదు

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జనవరి 24)

పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో యాదవులపై అగ్రకులాల దాడిని వక్రీకరించడం స్థానిక ఎమ్మెల్యే సాంబశివరావుకి భావ్యం కాదని139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు తెలియజేశారు. శనివారం స్థానిక 139 బీసీ కులాల జేఏసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ దాడికి గురైన వారికి అండగా ఉండి నిందితులను అరెస్ట్ చేయించాల్సిన ఎమ్మెల్యే తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను కాపాడుకొనేటట్లు మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఒక్క మీ సామాజికవర్గ ఓట్లతోనే మీరు ఎమ్మెల్యే కాలేదని, నియోజకవర్గంలో అత్యధికంగా బీసీలు ఓట్లు వేయబట్టే మీరు ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. యాదవుల ఇళ్ల పై మూకుమ్మడిగా 100 మంది దాడి చేస్తే ఎమ్మెల్యే బాధితులను పరామర్శించినట్లు నటిస్తూ ఇది ఇద్దరు స్త్రీల మధ్య జరిగిన ఘర్షణ అని పత్రికా ముఖంగా ప్రకటించటం దారుణమన్నారు. యాదవ స్త్రీని జుట్టు పట్టుకొని 100 మంది అగ్రకుల మగవాళ్లు లాగి లాగి ఈడ్చి తన్నుతున్నట్లు వీడియోలు ఉంటే సాంబశివరావు ఇద్దరు స్త్రీల మధ్య ఘర్షణ అని ఎలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నించారు. ఈ విషయం పై ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సొంత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను కాపాడుకునే దానికి పడరాని పాట్లు పడుతున్నారని, చిన్న పిల్లలను సైతం వదలకుండా అగ్రకుల వ్యక్తులు తమకు ఇష్టం వచ్చినట్లుగా బట్టలు సైతం చింపి దాడి చేస్తే ఎమ్మెల్యేకి కనపడలేదా అని ప్రశ్నించారు. యాదవులపై అగ్రకులాల వారు భౌతికంగా దాడులు చేస్తే ఎమ్మెల్యే సాంబశివరావు గారు మానసికంగా దాడులు చేస్తున్నారని శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మెల్యే గారికి చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు గాని వస్తే మేము దాడికి సంబంధించిన వీడియోస్ తో చర్చకి వస్తామని ఎమ్మెల్యే గారు రాగలరని ప్రశ్నించారు. త్వరలో నాగండ్ల యాదవులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ నాయకులతో సమావేశమై కార్యచరణ ప్రకటిస్తామని శ్రీనివాసులు తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, యాదవ జేఏసీ నాయకులు దూళ్ళ అప్పారావు, బీసీ నాయకులు మల్లవరపు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి ఆర్‌టీసీ డిపోలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 24)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం కనిగిరి ఆర్‌టీసీ డిపోలో సంపూర్ణ పారిశుధ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్తను తడి, పొడి వేరు చేసి సేకరించడం, బహిరంగ మూత్ర మల విసర్జన నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం సిబ్బందికి, ప్రయాణికులకు వివరించారు. పారిశుధ్యాన్ని కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని,బహిరంగ మల, మూత్ర విసర్జనకు గుడ్ బై చెప్పి అందరూ ఆరోగ్యంగా ఉంటే అదే స్వర్ణ ఆంధ్ర సాధనకు బాట వేస్తుందని పేర్కొన్నారు.డిపో సిబ్బంది ప్రతిఒక్కరూ స్వచ్ఛతను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, ఆర్‌టీసీ సిబ్బంది పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు తమ వంతు బాధ్యతగా సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# మానవత్వాన్ని చాటుకున్న చెన్నారెడ్డిపల్లి సచివాలయ సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 24)

మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామం, ఎస్సీ పాలెం లోశుక్రవారం జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల వితంతువైన మురారి శ్రావణి ఇల్లు కాలి పోయిన విషయం పాఠకులకు విధితమే. ఈ సమాచారాన్ని తెలుసుకున్న చెన్నారెడ్డిపల్లె సచివాలయ సిబ్బంది ఇల్లు అగ్నికి ఆహుతి అయి సర్వం కోల్పోయిన మురారి శ్రావణి కుటుంబాన్ని పరామర్శించి, భర్త చనిపోయి ఇద్దరి చిన్నపిల్లలతో జీవనం గడుపుతున్న శ్రావణి పరిస్థితిని అర్థం చేసుకొని ఆ కుటుంబానికి సుమారు రూ.7,000ల ఆర్థిక సహాయం చేసి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేద బలహీనవర్గాల ఆశాజ్యోతిగా వారి అభ్యున్నతి కొరకు పని చేస్తున్న ప్రభుత్వం కావున ఈ గ్రామానికి చెందిన మురారి శ్రావణి యొక్క స్థితిగతులను తెలుసుకొని ఆమె పిల్లలను ప్రభుత్వమే దత్తత తీసుకొని, వితంతు దళిత మహిళ అయిన శ్రావణి కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వమే ఆదుకోవాలని, ఆ కాలనీ వాసులు అధికారులను కోరుతున్నారు. భర్తను కోల్పోయిన శ్రావణి కుటుంబం గడవాలంటే నిత్యం ఆమె రెక్కాడితే గాని డొక్కాడదు అన్న సామెతగా ఆమె పరిస్థితి ఉంది. ఇలాంటి వారి పై ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆమెకు గృహ నిర్మాణ ఏర్పాటు చేసి, ఆర్థికంగా ఆమె కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఆమెకు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో సచివాలయ సిబ్బంది సెక్రటరీ వై గీత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నుయా, వీఆర్వో శివకాశి, మహిళ కానిస్టేబుల్ మౌనిక, వెల్ఫేర్ అసిస్టెంట్, శ్రీకాంత్, డిజిటల్, అసిస్టెంట్, సాయిలు అందరు కలిసి ఆమెకు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.



# నూతన మార్కాపురం జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 24)**

నూతన మార్కాపురం జిల్లాలో తొలి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను, పోలీసు పరేడ్ రిహార్సల్స్‌ను శనివారం మార్కాపురం జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు పరిశీలించారు. నూతన జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలో 26వ తేదీన జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మార్కాపురంలోని ఎస్వికేపి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న పెరేడ్ ప్రాంగణాన్ని, భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్ ఏర్పాట్లు, వేదిక నిర్మాణం, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అధికారుల కూర్చునే ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై పోలీస్ అధికారులతో ఎస్పీ గారు సమీక్ష నిర్వహించారు. తొలిసారిగా జిల్లా స్థాయిలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలు కావడంతో, వాటిని మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచలను తెలియచేసారు. నూతన జిల్లాగా అవతరించిన మార్కాపురంలో తొలి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగడం గర్వకారణమని, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ తెలిపారు. అనంతరం జనవరి 26న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ బలగాలు, హోమ్ గార్డ్, ఎన్‌సిసి విభాగాల నుండి 5 ప్లాటూన్‌లు, ఎఆర్ ఎస్ఐ సురేష్, పెరేడ్ కమాండర్‌గా నిర్వహించిన కవాత్ రిహార్సల్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల పరేడ్‌ను కూడా పరిశీలించి కవాతును నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు. వేడుకలకు హాజరయ్యే ముఖ్య అతిథులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో రెట్టించిన ఉత్సాహంతో కవాతు ప్రదర్శన చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, మార్కాపురం సీఐ సుబ్బారావు, ఆర్ఐ సీతారామరెడ్డి, మార్కాపురం టౌన్ ఎస్ఐ సైదుబాబు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్యం విజయవంతం

## ప్రొఫెసర్ నిర్మలమణి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)**

ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్యం విజయవంతమైనట్లు ప్రొఫెసర్ నిర్మలమణి తెలిపారు. ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 16వ ఓటర్స్ డే ప్లెడ్జి ఘనంగా నిర్వహించటం జరిగింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి, రిజిస్టర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ నిర్మలమని ముఖ్య అతిథిగా ఉపన్యాసం చేస్తూ భారతదేశంలో ఎన్నికల సంఘం రాజ్యాంగం కల్పించిన స్వయం ప్రతిపత్తి సంస్థ అని ఎన్నికల సంఘం ద్వారానే ఓటింగ్ విధానం అమలు అవుతుందని ఓటర్ గుర్తింపు 18 సంవత్సరాలు నిండిన వయోజనులకు ఓటు హక్కు కల్పించడం రాజకీయపార్టీలను గుర్తించడం, రద్దు చేయడం, ఎన్నికలను స్వేచ్ఛగా పారదర్శకంగా నిర్వర్తించే బాధ్యత ఎన్నికల కమిషన్ విధి అని అన్నారు. అదే విధంగా ఈ 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవంగా నిర్వహించడం దేశానికి గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులు ప్రొఫెసర్ జి రాజమోహన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలే నిజమైన నాంది అని అన్నారు. ప్రజాస్వామ్యం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉంటుందని, ప్రజాస్వామ్యం ద్వారానే ప్రజాప్రతినిధులు ఎన్నుకుంటారని స్విజర్లాండ్ దేశంలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ఉందని భారతదేశం పరోక్ష ప్రజాస్వామ్యం అని ప్రజలందరికీ నిజమైన ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ముఖ్యమని పేర్కొన్నారు. మరొక విశిష్ట అతిథి ప్రొఫెసర్ జి సోమశేఖర మాట్లాడుతూ ఎన్నికల సంఘం విశిష్టత గొప్పదని ఇప్పటికీ చాలా దేశాలు స్వేచ్ఛ లేక పరోక్ష బానిసత్వాన్ని ప్రజలు ఎదుర్కొంటున్నారని ఓటు హక్కు స్వేచ్ఛ హక్కు లేవని అయితే భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ ప్రజలు గొప్పగా వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ 16వ జాతీయ ఓటర్ దినోత్సవ ఉత్సవాలను చేసుకునే ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవాలని సర్వజనిన వయోజన ఓటు హక్కు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కు అని ఒక మనిషికి ఒక విలువ ఒక ఓటు అని నినదించిన వ్యక్తి అంబేద్కర్ అని, అదే విధంగా ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వాలంటే ప్రజలు చైతన్యం కావాలని స్వేచ్ఛ న్యాయము ప్రజలకు అందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఓటర్స్ డే ప్రతిజ్ఞను డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ చేయించారు.



# బస్టాండ్‌లో కొత్తగా 12 సీసీ కెమెరాలు ఏర్పాటు

# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభం

## దాత పివిఆర్‌ను అభినందించిన ఎమ్మెల్యే



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 24)**

కందుకూరు ఆర్టీసీ బస్టాండ్ లో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఉదయం ప్రారంభించారు. పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు రూ.90 వేలు ఖర్చు చేసి 12 సీసీ కెమెరాలు బిగించగా ఆయనను ఎమ్మెల్యే శాలువ కప్పి అభినందించారు. అంతకు ముందు బస్టాండ్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు డిపో అధికారులు, కార్మిక సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలకు దాతలు చేయూత అందించడం మంచి విషయమన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల డిపోలో దొంగతనాలు తగ్గుముఖం పడతాయన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఈ పథకం ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథకం అమలులో భాగంగా అనేక గ్రామాలకు బస్సు సర్వీసులు పొడిగించాల్సిన అవసరం ఉందన్నారు. తన మిత్రుడు, ఆర్టీసీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో కొత్త బస్సులు తీసుకురావడంతో పాటు డిపోలో అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. డిపో అధికారులు కూడా ప్రయాణికులకు చక్కటి సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం ఆర్ శ్రీనివాసులు, సిఐ ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ పోకూరి రాంబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, పువ్వాడి మౌనిక, కూనం నరేంద్ర, షేక్ రూబీ, షేక్ రఫీ, షేక్ మున్నా, షేక్ సలాం, గుమ్మ శివ, భవనాసి వెంకటేశ్వర్లు, సవిడిబోయిన వెంకటకృష్ణ, చుండూరి శ్రీనివాసరావు, మేడ మల్లికార్జున, కొత్తూరు సుధాకర్, వెంకట సుధీర్, మచ్చ మనోహర్, నల్లూరి సూర్యనారాయణ, నల్లూరి సుబ్బారావు, డి ఏడుకొండలు శివకృష్ణ, బెజవాడ నరేష్, ఎమ్ఎన్ రెడ్డి, మాధవరావు లక్ష్మయ్య ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సచివాలయం పరిధిలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ




**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 24)**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరిస్తూ జిల్లా శిశు సంక్షేమ , సాధికారిత శాఖ అధికారులు ఆదేశమర్రిపూడిాల మేరకు మండల కేంద్రమైన మర్రిపూడి సచివాలయం పరిధిలో అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు ఆధ్వర్యంలో శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర నుండి ప్రారంభమై బస్టాండ్ సెంటర్ వరకు బాలికలతో నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రెబ్బ వెంకటేశ్వర్లు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల ప్రాముఖ్యత మరియు వారి పాత్ర గురించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సామాజిక స్పృహను పెంచడం ఎంతో అవసరమని ఆయన కొనియాడారు. దేశవ్యాప్తంగా బాలికలకు సమాన హక్కులు ఉద్యమ స్వేచ్ఛ, అవకాశాలు నిర్ధారించడం ఎంతైనా అవశ్యకత ఉందని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు కేపీ హైమావతి, సుధేష్ణ, వెంకట నరసమ్మ, ప్రభావతి, కేజీయమ్మ, గ్రేసమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు బిఎల్ఎన్ మాణిక్య శర్మ, కిషోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## మన్నేటికోట ఎస్టీ కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 24)**

మండలంలోని మన్నేటికోట ఎస్టీ కాలనీలో ఐటీసీ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. కుళాయి తిప్పి, మహిళామణులకు బిందెలతో నీళ్లు అందించారు. అనంతరం అక్కడే కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ప్రకారం, ఐటీసీ సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. రాబోయే రెండు మూడు ఏళ్లలో నియోజకవర్గంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మంత్రి నారా లోకేష్ గారు భరోసాగా నిలుస్తున్నారని, అన్ని విధాలుగా కాపాడుకుంటున్నారని అన్నారు. ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంతమందికి తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం నిధులు జమ చేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబునాయుడు తర్వాత లోకేష్ పెద్ద దిక్కుగా మారారని ఆయన కొనియాడారు. కేక్ కటింగ్ అనంతరం మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నేటికోట, మండలంలోని పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కనిగిరిలో నేడు టీడీపీ పార్లమెంటు పార్టీ సమావేశం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 24) ఒంగోలు పార్లమెంటు టీడీపీ పార్టీ సమావేశం ఆదివారం కనిగిరిలో జరగనున్నట్లు ఒంగోలు పార్లమెంటు పార్టీ కార్యాలయ కార్యదర్శి షేక్ షరీఫ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో టీడీపీ పార్లమెంటు పార్టీ తొలి సమావేశం జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంస్థాగతంగా పార్టీ అభివృద్ధితో పాటు ఇతర విషయాల పై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ నెల 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఒంగోలు పార్లమెంటు కమిటీ సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం జరిగే పార్టీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి పార్లమెంటు కమిటీ సభ్యులంతా హాజరు కావాలని ఆయన కోరారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి







(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 24)

స్థానిక ఆరోగ్య కేంద్రాలైన 104 ద్వారా ద్వారా ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 104 జిల్లా మేనేజర్ జి.సత్యనారాయణ అన్నారు. శనివారం చిన్నగంజాం గ్రామంలోని 104 వైద్య శిబిరాన్ని సంబంధిత శాఖ అధికారులు మేనేజర్ జి. సత్యనారాయణ, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కృపాసాగర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు అందుతున్న చికిత్స, మందుల పంపిణీ, సిబ్బంది పనితీరు పై ప్రజలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. నిపుణులైన సిబ్బంది అందించే 104 వైద్యుల సేవలను ఉపయోగించుకుని తద్వారా మెరుగైన ఆరోగ్య పరిరక్షణ పొందాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో జి సత్యనారాయణ, కృపాసాగర్, 104 డిఇఓ పొదిలి రాఘవ, సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల ఏర్పాటుతో రవాణా సులభతరం



(షణ్ముఖ వెలుగు, ఎర్రగొండపాలెం, జనవరి 24)

రహదారుల ఏర్పాటుతో రవాణా సులభతరంగా ఉంటుందని ఎర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎలక్షన్ బాబు అన్నారు. శనివారం యర్రగొండపాలెం మండలం అయ్యంబోట్లపల్లి గ్రామంలో 10 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, మాజీ ఎంపీపీ, సర్పంచ్ మూడావత్ మంత్రు నాయక్, సొసైటీ చైర్మన్ యాపర్తి వీరయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్, తోట మహేష్ నాయుడు, పాలడుగు వెంకట కోటయ్య, గోళ్ళ సుబ్బారావు, ప్రసాద్, చీదెళ్ల నాగేశ్వరరావు, నక్కా రాములు, తోట ఆనంద్ చౌదరి, పెరుమాళ్ళ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి
## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

















(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

ఆత్మ గౌరవాన్ని ఇచ్చేది శుభ్రత మాత్రమేనని, ఆ శుభ్రతను ప్రతి ఒక్కరూ పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పిలుపునిచ్చారు. శనివారం సంతనూతలపాడు నియోజకవర్గం, మద్దిపాడు మండల కేంద్రంలో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యర్థాల సేకరణ కోసం ఉద్దేశించిన స్వచ్ఛ రధాన్ని, మద్దిపాడు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కూరగాయలు, పప్పు దినుసులు, సుగంధ ద్రవ్యాలు, తృణ ధాన్యాలు, సిరి ధాన్యాలు, పండ్లును క్షేత్రస్థాయిలో అమ్ముకునేలా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారం తో 12లతో మంజురైన మినీవ్యాన్ ను జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే విజయకుమార్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగస్వాములై గ్రామాలను చెత్త రహితంగా తీర్చిదిద్దేలా కృషిచేయాలన్నారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలా మూడో శనివారం ప్రత్యేకమైన థీమ్ తో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రాన్ని పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నందని, ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు, హరిత వాతావరణం ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. పరిశుభ్రత విషయంలో అందరి ఆలోచనలూ మారాలని, ఇల్లు ఒక్కటే కాదు మన పరిసరాలు కూడా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతలో మద్దిపాడు గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. సహజ వనరులతో పండించిన ఉత్పత్తులను క్షేత్ర స్థాయిలో అమ్మేలా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంలో మద్దిపాడు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మంజురైన వ్యాన్ ను ఈ రోజు ప్రారంభించుకోవడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ప్రతి ఒక్కరూ భాద్యతతో తమ వంతు తోడ్పాటు అందిస్తూ వారిని ప్రోత్సహించాలన్నారు. ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల ని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకే ప్రతీనెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా ఒక ముఖ్యమైన అంశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుండి వేరు చేసిన తడి చెత్త, పొడి చెత్తను సంపద సృష్టించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములై స్వర్ణాంధ్ర ప్రదేశ్ కలలను సాకారం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మద్దిపాడు లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. 5 కోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలచే స్వచ్ఛంద్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మద్దిపాడులో జీరో గ్యాప్ సానిటేషన్ ఆంధ్ర థీమ్ తో ఇంటి వద్ద కంపోస్టింగ్ (సస్టైనబుల్ సానిటేషన్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్) పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యేలతో కలసి గుండ్లకమ్మ ప్రాజెక్టు ను సందర్శించి ఇన్ టెక్ వేర్, పంపు హౌస్ ను పరిశీలించారు.

# నాలుగో తరగతి ఉద్యోగులకు రికార్డు సహాయకులుగా పదోన్నతులు
## నియామక పత్రాలు అందజేసిన జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 24)

జిల్లా ప్రజా పరిషత్ లో పనిచేస్తున్న ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రికార్డు సహాయకులు గా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పదోన్నతి కల్పించారు. శనివారం తన కార్యాలయంలో ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. జే.పంగులూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న వై. హేమలతను ఇంకొల్లు మండలం పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, కొమరోలు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభర్డినర్ గా పనిచేస్తున్న మహబూబి కు ఉద్యోగ ఉన్నతి పై దోర్నాల మండలం రామచంద్రుని కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, బేస్తవారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేటర్ గా పని చేస్తున్న సిహెచ్ తిరుపతమ్మను త్రిపురాంతకం మండలం దుపాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, రాచర్ల మండల పరిషత్ లో ఆఫీసు సబార్డినేట్ గా పనిచేస్తున్న కే రమణ రెడ్డి ని కుడిచేడు మండలం పొట్లపాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, గిద్దలూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆఫీసు సవాడినేటర్ గా పనిచేస్తున్న పెద్దారవీడు మండలం ఓబులక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, సంతమాగులూరు మండలంలోని వెల్లల చెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీసు సభార్డినట్టుగా పనిచేస్తున్న ఎస్ ధనలక్ష్మిని ఇంకొల్లు మండలం పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, రాచర్ల మండలం ఎడవల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీసు సభార్డినట్టుగా పనిచేస్తున్న రసూల్ బి ని దొనకొండ మండలం చందవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, లో ఆఫీసు సబార్డినేట్ గా పనిచేస్తున్న షబ్బీర్ ను దర్శి మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, సింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీసు సబార్డినేట్ గా పనిచేస్తున్న సాంసంన్ ను వివి పాలెం మండలం శాఖవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, ఉలవపాడు మండలం కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీసు సఫారినట్టుగా పని చేస్తున్న డి మాధవిని సింగరాయకొండ మండలం పాకాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, కొమరోలు మండలం రాజుపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీసు సబార్డినేట్ గా పనిచేస్తున్న లక్ష్మిదేవిని పొన్నలూరు మండలం చెరువు కొమ్ముపాలెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, ఖమ్మం మండలం తురుమెళ్ళలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆఫీసు సభార్డినేట్ గా పనిచేస్తున్న లక్ష్మీప్రసన్నను హనుమంతునిపాడు మండలం హెచ్ఎం పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, తాళ్లూరు మండలం తూర్పు గంగవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీసు సభార్డినేట్ గా పనిచేస్తున్న కె ప్రభావతిని జే పంగులూరు మండలం కొండమంజులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మండల ప్రజా పరిషత్ లో ఆఫీసు సభార్డినేటుగా పనిచేస్తున్న బి అంకమ్మరావును థాంక్యూ పాడు మండలం అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, తర్లపాడు మండల ప్రజా పరిషత్‌లో ఆఫీసు సబబినెట్ గా పనిచేస్తున్న ఏ ఉదయ్ కుమార్‌ను తర్లపాడు మండలం కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉద్యోగం ఉన్నత పై బదిలీ చేయడం జరిగింది.

# సే నో టు డ్రగ్స్
# మాదక ద్రవ్యాల పై అవగాహన







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)**
ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ఈగల్ ఆధ్వర్యంలో 'సే నో టు డ్రగ్స్' వాక్‌థాన్ 800 మంది విద్యార్థుల భాగస్వామ్యంతో మాదకద్రవ్యాల పై అవగాహనకు బలమైన సందేశం. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్పరిణామాల పై యువతలో అవగాహన కల్పించేందుకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ఎలైట్ యాంటీనార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో విజయవాడలో 'సే నో టు డ్రగ్స్' వాక్‌థాన్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిస కావడం కేవలం చెడు అలవాటు కాదని, జన్యుపరమైన అంశాలు మరియు పరిసరాల ప్రభావం కలిసి ఏర్పడే సంక్లిష్ట వ్యాధి ప్రక్రియ అని తెలిపారు. దీనిని వైద్య పరిభాషలో ఎపిజెనెటిక్స్‌గా పేర్కొంటారని వివరించారు. డ్రగ్స్‌ను దీర్ఘకాలంగా వినియోగించే వారిలో మెదడులోని ప్రీఫ్రంటల్ కార్టెక్స్ మరియు ఇన్సులార్ కార్టెక్స్ ప్రాంతాల్లోని గ్రే మ్యాటర్ క్రమంగా తగ్గిపోతుందని, ముఖ్యంగా అడిక్షన్ మూడవ దశలో ఈ మార్పులు తీవ్రమవుతాయని చెప్పారు. దీని వల్ల నిర్ణయ సామర్థ్యం తగ్గిపోవడం, ఆత్మనియంత్రణ కోల్పోవడం జరుగుతుందని హెచ్చరించారు. డీఅడిక్షన్ సెంటర్లలో డోపమైన్, ఓపియాయిడ్, గాబాఎర్జిక్ రిసెప్టర్లను నియంత్రించే ప్రిసిషన్ మెడిసిన్, అలాగే కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సకాలంలో గుర్తించి సరైన వైద్య సహాయం అందిస్తే అడిక్షన్ నుంచి పూర్తిగా బయటపడవచ్చని స్పష్టం చేశారు. నేటి రోజుల్లో డ్రగ్ మాఫియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డ్రోన్లు, డార్క్ వెబ్ వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ మాదకద్రవ్యాల సరఫరా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈగల్ విభాగాధిపతి రవి కృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లర్లు భారత్‌లోని యువతను, ముఖ్యంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. కాశ్మీర్, పంజాబ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో డ్రోన్‌ల ద్వారా మాదకద్రవ్యాల నిల్వలను పడవేస్తూ అక్రమ రవాణా చేస్తున్నారని వెల్లడించారు. ప్రతి భారతీయుడు దేశభక్తితో వ్యవహరించి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అనుమానాస్పద మాదకద్రవ్యాల సరఫరా గురించి తెలిసిన వెంటనే 1972 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ పీఐటీ ఎన్‌డీపీఎస్ చట్టం1988 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు 96 మందిని జైలుకు పంపించగా అందులో 22 మంది ఎన్‌టిఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధికి చెందినవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (ట్రాఫిక్) షిరీన్ బేగం, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎంసి దాస్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చైర్మన్ ఎం ఎస్ రామ్మోహనరావు, వైద్యులు, విద్యావేత్తలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ వాక్‌థాన్ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఆర్ కాలేజ్, కెబిఎన్ కాలేజ్, పొట్టిశ్రీరాములు ఇంజినీరింగ్ కాలేజ్, ఎస్‌ఆర్‌కె ఇంజినీరింగ్ కాలేజ్, విజయ ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు, అలాగే సిద్ధార్థ వాకర్స్, ఐజిఎం స్టేడియం వాకర్స్ నుంచి సుమారు 800 మంది విద్యార్థులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు, ప్రజలు "సే నో టు డ్రగ్స్" నినాదాలతో ర్యాలీ నిర్వహించి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమాజానికి బలమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తవడానికి సహకరించిన ఈగిల్ విభాగం, పోలీస్‌శాఖ, విద్యాసంస్థలు, వాకర్స్ సంఘాలు, ప్రజలందరికీ ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

## ఏపీజెఎసిఏ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

### ఫిబ్రవరి 5న విజయవాడలో నిర్వహణ
### చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)**
రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఏపీ ఆర్‌ఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఒంగోలు ఏపీఆర్‌ఎస్ భవన్లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ జెఎసి అమరావతి స్థాపించి దశాబ్ద కాలం పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ సభను ఫిబ్రవరి 5న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆవిర్భావ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఆవిర్భావ సభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర వైద్యానికి శాఖ మంత్రి పి.సత్య కుమార్ యాదవ్ పాల్గొంటారన్నారు. ఈ సభలో ఏపీ ఆర్ ఎస్ ఏ కార్యవర్గ సభ్యులు అనుబంధ సంఘాల ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. గత పది ఏళ్ల కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్యంతర భృతి,12వ పిఆర్సి సెటిల్మెంట్స్, డిఏ బకాయిలు పాత బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం పలు దఫాలుగా 6-7 వేల కోట్లు ఇచ్చిందని, మరో 25-30వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సిందన్నారు. చనిపోయిన ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు విశ్రాంత ఉద్యోగుల బకాయిలు పెండింగ్లో ఉండడంతో ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఆవిర్భావ సభలో పెండింగ్ సమస్యలపై ఆర్థిక అశాలపై మంత్రులకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. ఏపీజేఏసీ ఆవిర్భావ సభలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కాంట్రాక్ట్ ఔటర్సింగ్ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఏపీ జెఎసి అమరావతి కోశాధికారి సంగీతరావు పబ్లిసిటీ సెక్రటరీ టి నాగేశ్వరరావు మాట్లాడారు. సమావేశంలో ఏపీ ఆర్ ఎస్‌ఏ జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్‌రావు, కార్యదర్శి ఆర్ వాసుదేవరావు, ఏపీ జెఎసి అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి పోలయ్య, సంయుక్త కార్యదర్శి లావణ్య కరిమున్నీసా పద్మావతి, పూతకోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియ అందిస్తాం

### మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 24)**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రవి పంట ఏసిన ప్రతి రైతుకు యూరో సరైన ధరకు అందిస్తామని వారు తెలిపారు. ఇప్పటివరకు 2534 హెక్టార్లకు గాను 2937 హెక్టార్లు సాగు చేయడం జరిగింది దీనిలో ప్రధానంగా మొక్కజొన్న 1550 హెక్టార్లు,వరి 828 హెక్టార్లు, మినుము 371 హెక్టార్లు,పత్తి పంట 123 హెక్టార్లు సాగు చేయడం జరిగింది ప్రధానంగా వరి పంట వెల్లంపల్లి విశ్వనాధపురం గొల్లపల్లి మేడపి గ్రామాలలో సాగు చేయడం జరిగింది రబీ సీజన్ లో ఈ పంటలకు గాను 2126 మెట్రిక్ టన్నుల యూరి అవసరమని అంచనా వేయడం జరిగింది . దానికి గాను సొసైటీలు,రైతు సేవ కేంద్రాలు ద్వారా 350 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగింది . అదేవిధంగా ప్రైవేట్ డీలర్స్ ద్వారా 800 మెట్రి టన్నులు ఇవ్వడం జరిగింది. డీలర్స్ ద్వారా కానీ సొసైటీల ద్వారా కానీ రైతు సేవ కేంద్రం ద్వారా గాని ఇప్పటివరకు సుమారుగా 1150 మెట్రి టన్నులు సరఫరా చేయడం జరిగింది. అదేవిధంగా ఈ రోజుటికి 200 టన్నుల యూరియా మండలంలో అందుబాటులో ఉన్నది మరియు 132 మెట్రిక్ టన్నులు యూరియాను రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా చేయుటకు గాను ఇండెంట్ పెట్టడం జరిగింది కావున రైతులందరికీ తెలియజేయడమేమనగా దశలవారీగా అవసరమైన వరకు యూరియా రైతులకు అందజేస్తామని యూరియా కొరత లేదని తెలపడం జరిగింది. గ్రామ వ్యవసాయ సహాయకులను ప్రైవేటు డీలర్ల వద్ద ఉంచి యూరియా సరైన ధరకు రైతులకు అందజేయుటట్లు విధులు కేటాయించడం జరిగింది. అదేవిధంగా రైతులకు అవసరమైనంత మేరకు యూరియా అందజేస్తామని తెలపడం జరిగింది. అదేవిధంగా ప్రైవేటు దుకాణదారులు అధిక ధరలకు అమ్మిన యూరియా కృత్రిమ కొరత సృష్టించిన కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## పరిశుభ్రత అలవాట్లు పెంచుకోండి
## పరిసరాలు చక్కగా ఉంటే అంతా ఆరోగ్యమే

### విద్యార్థినులకు సూచించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు
### కందుకూరులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
### బాలికల హాస్టల్ పరిశీలన




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 24)**
వ్యక్తిగత శుభ్రతతో పాటు, చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అలవాటు చేసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ ను శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. హాస్టల్లో వంటగది, బాత్ రూములు, వ్యర్థాలు వేరుచేయడం, హాస్టల్ గదులను ఎమ్మెల్యే పరిశీలించారు. పారిశుధ్యంపై విద్యార్థినులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. హాస్టల్ పరిసరాలన్నీ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, బాలికలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని వార్డెన్ కు సూచించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు బాలికలతో మాట్లాడుతూ నారా లోకేష్ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక హాస్టల్స్ రూపురేఖలు మార్చారని చెప్పారు. ఆహారం, పుస్తకాలు, కాస్మోటిక్, ఇతర వస్తువులన్నీ సకాలంలో అందిస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం పథకాన్ని కూడా చదువుకునే పిల్లలందరికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో త్వరలోనే కొత్త భవనాన్ని నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు.




తాత్కాలికంగా నిర్మిస్తున్న భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. తరచుగా హాస్టల్‌ను సందర్శించి, వసతులు గురించి బాలికలను అడిగి తెలుసుకోవాలని స్థానిక నేతలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డిఈ గణపతి, హాస్టల్ వార్డెన్ రమాదేవి, వార్డు అధ్యక్షుడు జయకృష్ణ, పార్టీ నాయకులు జియావుద్దీన్, సయ్యద్ నసీర్, ఫాజిల్, చంటి, మూస, రమేష్, రావి జాలయ్య, చిడిపోతు కోటేశ్వరావు, మాజీ కౌన్సిలర్ రవణమ్మ, మల్లికార్జునరావు, మాల్యాద్రి, బిట్రా శీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఏపిఇడబ్ల్యుఐడిసి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీనివాసరావు, షేక్ మున్నా, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, ఖాదర్ బాషా, ఖాదర్ వలీ, షేక్ ఫిరోజ్, ముచ్చు వేణు, వలేటి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, భవనాసి వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, మురారిశెట్టి వెంకట సుధీర్, అత్తింటి శివకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, మచ్చ మనోహర్, సచివాలయ సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

### బాలికల చదువు భావితరాలకు వెలుగు





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 24)**
జాతీయ బాలిక దినోత్సవం, అంతర్జాతీయ విద్యా దినోత్సవం పరిష్కరించుకొని కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ హసీనా అధ్యక్షతన బాలికలకు బాల్య వివాహ నివారణ, విద్యా పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సమాజంలో బాలికల ఎదుర్కొంటున్న లింగ వివక్ష, చైల్డ్ మ్యారేజ్, విద్య, ఆరోగ్యం, మరియు పోషకాహార లోపం వంటి సమస్యలపై అవగాహన కలిగించారు. న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006, విద్య హక్కు చట్టపై అవగాహన కలిగించారు. ఐసిడిఎస్ సిడిపిఓ సరోజిని, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళ హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100, వన్ నేషన్ వన్ నెంబర్ 112, న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పార్వతి, సుమతి, మల్లేశ్వరి,పాఠశాల ఉపాధ్యాయులు, గుడ్ హెల్ప్ ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుని కంటే గొప్ప పెన్నిధి తల్లి

## ప్రముఖ ఉపన్యాసకులు డాక్టర్ అద్దంకి శ్రీనివాస్









షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

సృష్టిలో భగవంతుని కంటే మించిన గొప్ప పెన్నిధి తల్లి అని ప్రముఖ ఉపన్యాసకులు డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వకుళారాధన పేరిట ఏర్పాటైన శ్రీగిరి ధర్మకర్తల మాతృమూర్తి ఆలూరు సీతారామమ్మ ఆరాధనోత్సవ కార్యక్రమంలో అద్దంకి శ్రీనివాస్ మాతృమూర్తి ప్రాశస్త్యం గురించి చక్కగా ప్రసంగించారు.రామాయణంతో పాటు పలు కావ్యాలు పురాణాలు ఇతర రచనలలో మాతృమూర్తి గొప్పదనం గురించిన విశేషాలను సోదాహరణంగా తెలియ చెప్పారు. శ్రీగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు తల్లిదండ్రుల నుండి పొందిన స్ఫూర్తితో ఆధ్యాత్మిక రంగంతో పాటు పలు రంగాలలో అద్భుత విజయాల్ని సాధించారని తెలిపారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల కృషిని అద్దంకి శ్రీనివాస్ అభినందించారు. అద్దంకి శ్రీనివాస్ ను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు , ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులతో పాటు ఆలూరు జై శంకర్ ఘనంగా సన్మానించారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**25 న శ్రీగిరిలో ఆదిత్య హోమం:**

ఈ నెల 25వ తేదీ రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీగిరి ఆలయంలో శ్రీవారికి సూర్యప్రభ వాహన సేవ, ఆదిత్య హోమం జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

# మన గ్రామం-మన సంస్కృతి సర్వే



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 24)

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మేరా గావ్ మేరీ దరోహర్ నవీకరించే ప్రక్రియను సులభతరం చేయాలని ఉద్దేశంతో ఈ డాక్యుమెంటేషన్ కార్యక్రమం ప్రారంభించారు. దీనిలో భాగంగా ఎంజిఎండి పోర్టల్‌లో పురాతన కట్టడాలను, కోటలను, పురాతర దేవాలయాలను, సాంప్రదాయాలు, ఆచారాలు, నమ్మకాలు, చారిత్రక ప్రాధాన్యత, ప్రముఖ వ్యక్తులు, ప్రసిద్ధ కళాకారులు, సాంప్రదాయ వంటకాలు, ఆభరణాలు, జాతరలు, పండుగలు వంటి భౌతికపరమైన సాంస్కృతిక వారసత్వాల అంశాల విస్తృత సమాచారం పొందుపరచడం జరుగుతుందని ఎంపీడీవో డాక్టర్ పి సుజాత శనివారం తెలిపారు. చెన్నిపాడులో వెలిసినటువంటి 14వ శతాబ్దం లో కాటమరాజు పరిపాలనలో రాజుల తదనంతరం చుండి రాజుల పరిపాలనలో శ్రీ గంగ సర్వ మంగళంభ సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారి పురాతన దేవాలయం అక్కడ ఉన్న శాసనాలను వీక్షించడం జరిగిందని సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి రావణమ్మ, గ్రామ నాయకులు వెన్నపూస రామిరెడ్డి, రమణారెడ్డి, మాల కొండయ్య, తిరుపాలు, సచివాలయ సిబ్బంది జయ రాములు, సురేష్, లక్ష్మీపార్వతి, దీప్తి, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.







# నియోజకవర్గ వ్యాప్తంగా సాంబన్న జన్మదినోత్సవ వేడుకలు

### క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం

### ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

### వేడుకలకు సిద్ధమవుతున్న గ్రామాలు

### నియోజకవర్గ వ్యాప్తంగా సాంబన్న సంబరం

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 24)



పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబన్న జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 26 సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన వేడుకలు జరగనున్నాయి. ప్రజా నాయకుడు ప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని చాటేలా ఈ వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని కార్యకర్తలు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఏలూరి చారిటబుల్ ట్రస్ట్,నోవా అగ్రి గ్రూప్స్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పేదలు, వృద్ధులు, కూలీలకు ఉపయోగపడేలా ఉచిత మెగా కంటి వైద్య శిబిరంను కూడా నిర్వహించనున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించనున్నారు.రక్తదాన శిబిరాన్ని యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి మానవతా విలువలను చాటాలని యువత నేతలు పిలుపునిచ్చారు.జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని గ్రామాలన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఫ్లెక్సీలు, బ్యానర్లతో గ్రామాలు సర్వాంగ సుందరంగా అలంకరించబడ్డాయి. గ్రామ గ్రామాన సభలు, సేవా కార్యక్రమాలు, అభిమానుల సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రజాసేవే లక్ష్యంగా, అభివృద్ధే దిశగా సాగుతున్న సాంబన్న నాయకత్వానికి గుర్తింపుగా ఈ వేడుకలను జరుపుకుంటున్నామని కార్యకర్తలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. మొత్తానికి నియోజకవర్గ వ్యాప్తంగా "సాంబన్న సంబరం" పండుగలా జరగనుండగా, సేవా కార్యక్రమాలే ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. దేవాలయాలు,మసీదు, చర్చిలలో పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించనున్నారు. గ్రామ గ్రామాన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు నాయకులు కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. పర్చూరు ప్రగతి బాటగా మార్చిన సాంబన్నకు శుభాకాంక్షలు వెల్లివెత్తనున్నాయి.

## ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి నివాళులర్పించిన నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)

నగరంలోని స్థానిక 36వ డివిజన్ నందు మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి కార్యక్రమాన్ని ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సూచనలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాయలసీమలో పేదల కోసం పోరాడిన వ్యక్తి పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ కోసం రాయలసీమలో ఎదురొడ్డి నిలిచిన ఏకైక వ్యక్తి అని ఆయన ఆశయాలు కొనసాగిస్తామని ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని దాయనేని ధర్మ, నల్లూరి ప్రదీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొటారి నాగేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, మంత్రి శ్రీనివాసరావు, మండవ మురళీకృష్ణ, టి అరుణ, ఆర్ల వెంకటరత్నం, పాడిబండ్ల వెంకటేశ్వర్లు, అబ్బూరి శేషయ్య, కామేపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## నగర పంచాయతీ కమిషనర్‌కు సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 24)

పొదిలి నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏ మారుతిరావును శనివారం తన కార్యాలయంలో శివాలయం కమిటీ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. పొదిలి అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు ఎళ్ళవేళలా అందిస్తామని తెలిపారు.

## రెండు బస్సులు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి 12 మందికి గాయాలు






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 24)

కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల సమీపంలో రెండు బస్సులు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, 12 మందికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ఆగివున్న నాలుగు చక్రాల ఆటోను వేంపల్లి నుండి విజయవాడ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది. అదే సమయంలో విజయవాడ నుంచి కనిగిరి వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ప్రవేటు ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది. రెండు బస్సుల్లో ఉన్న 12 మందికి గాయాలయ్యాయి. కడప జిల్లా మైదుకూరు మండలంలోని చిన్నయ్య గారి పల్లి చెందిన అన్నపురెడ్డి జనార్దన్‌రెడ్డి (50) ప్రమాదం మృతి చెందారు. ఆయన కూరగాయల ఏజెంట్ డబ్బులు కోసం విజయవాడ వెళు న్నాడు. గాయపడిన వారిని కనిగిరి హాస్పిటల్‌లో చికిత్స తరలించారు. రంగస్థలంలో సంఘటన స్థలం ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నేషనల్ గర్ల్ చైల్డ్ డే




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 24)

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి), కందుకూరులో నేషనల్ గర్ల్ చైల్డ్ డే వేడుకలను వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ఈ-క్లాస్ రూమ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోర్రపాటి అనుష, కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్, కళాశాల కరస్పాండెంట్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ సతీమణి కంచర్ల ఇంద్రా దేవి హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ ఆడ శిశువు జననాన్ని ఆనందంగా స్వాగతించే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం అని పేర్కొన్నారు. ఆడపిల్లల విద్య, భద్రత, సమాన అవకాశాలు ప్రతి కుటుంబం, సమాజం బాధ్యత అని తెలిపారు. బాలికలపై జరిగే వేధింపులు, వివక్షను తగ్గించేందుకు చట్టాలు ఉన్నప్పటికీ, మన మనసుల్లో మార్పు రావాలని ఆమె స్పష్టం చేశారు. ధైర్యం, ఆత్మవిశ్వాసంతో అమ్మాయిలు ఏ రంగంలోనైనా అగ్రస్థానంలో నిలవగలరని ఆమె విద్యార్థినులను ప్రోత్సహించారు. అదే విధంగా కంచర్ల ఇంద్రాదేవి మాట్లాడుతూ ప్రోత్సాహక వాతావరణం, నైతిక విలువలు, భద్రత కలిగిన విద్యా వాతావరణం ఉంటే అమ్మాయిల ప్రతిభ వికసిస్తుందని అన్నారు. కుటుంబం, విద్యాసంస్థలు కలిసి బాలికల భవిష్యత్తును బలోపేతం చేయాలని, మహిళలపై వేధింపుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. లేడీ ఫ్యాకల్టీ విద్యార్థినులకు విద్యాబోధనతో పాటు వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకులుగా ఉన్నారని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల తరపున కంచర్ల ఇంద్రాదేవి, డాక్టర్ కె పావని, లేడీ ఫ్యాకల్టీ సభ్యులు కలిసి ముఖ్య అతిథి కోర్రపాటి అనుషను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇన్‌చార్జి, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ కె పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల లేడీ ఫ్యాకల్టీ సభ్యులు, బిటెక్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 24)

మార్కా"పూర్" నియోజకవర్గాన్ని త్వరలో అభివృద్ధి పథంలో నడిపి మార్కా"పురం" గా మారుస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని 26వ వార్డ్‌లో మార్కాపురం జిల్లా ప్రకటించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత పేదరికం ఉన్న ఈ ప్రాంతాన్ని త్వరలోనే అభివృద్ధి పథంలో నడిపి ప్రజలకు అన్ని రకాలగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్సు పై మక్కువ పెంచుకోవాలి





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 24)

విద్యార్థులు సైన్సు పై మక్కువ పెంచుకుని, పరిశోధనలు చేయ్యలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నగంజాం జేడ్పి హైస్కూలు నందు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో స్టీమ్ ల్యాబ్‌ను విద్యార్థులు, ఉపాద్యాయుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ ఈ ల్యాబ్ విద్యార్థులలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్స్, మ్యాథమెటిక్స్ రంగాలలో ఆచరణాత్మక నైపుణ్యాలను, సృజనాత్మకతను పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రతిష్టాత్మకమైన జాతీయ పర్యావరణ పురస్కారం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 24)

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) కందుకూరు కు ప్రతిష్టాత్మకమైన ఛాంపియన్ పెర్ఫార్మెన్స్ అవార్డ్-ఇన్‌స్టిట్యూషనల్ ఎకో ఇంపాక్ట్ అవార్డు 2025 లభించడం ఎంతో ఆనందదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ తెలియజేశారు. ముంబై ఆధారంగా పనిచేస్తున్న గ్రీన్వయో సొల్యూషన్స్, మహారాష్ట్ర అను అంతర్జాతీయ పర్యావరణ సంస్థ 20 25 వ సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా అన్ని కళాశాలలో పర్యావరణానికి మేలు చేసే కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను, అన్ని కళాశాలలను పరిశీలించి టీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఈ అవార్డు అందజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ కు, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. తిరుపతి స్వామికి సర్టిఫికెట్లు, అవార్డులు అందజేయడంతో పాటు కళాశాలకు ఒక సర్టిఫికెట్ మరియు ట్రోఫీ కూడా అందజేయడం జరిగింది. కళాశాలలో గత నాలుగు- అయిదు సంవత్సరాలుగా చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలతో పాటు, కొత్తగా చేపట్టబోతున్న మియావాకి విధానం ద్వారా వనాన్ని పెంచటం అను కార్యక్రమానికి ఈ అవార్డు అందజేయడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్రంలోనే ఏ కళాశాలలో కూడా లేనివిధంగా మొదటిసారి ఈ మియావాకి వనాన్ని, స్కంధ పురి సేవా సమితి సహకారంతో కళాశాలలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోష దాయకమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ అవార్డు ఇచ్చిన స్ఫూర్తితో మరింత పర్యావరణహితమైన కార్యక్రమాలు కళాశాలలో చేపడతామని తెలియజేశారు.






# జీరో గ్యాప్ శానిటేషన్ పై అవగాహన







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 24)

పొదిలి నగర పంచాయతీ పరిధిలో జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమం శనివారం పొదిలి నగర పంచాయతీ కమిషనర్ ఏ మారుతీరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య విప్లవంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులు, పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజలు, యువతతో కలిసి ఆయన స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని, పారిశుధ్యం పట్ల బాధ్యతగా ఉంటామని ప్రమాణం చేశారు. విద్యార్థులే రేపటి పౌరులనే ఉద్దేశంతో పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మారుతీరావు మాట్లాడుతూ పట్టణాన్ని రోగ రహితంగా, పరిశుభ్రంగా ఉంచడమే ఎస్ఏఎస్ఏ ప్రథమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి వెంకట నారాయణ ప్రతాప్, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, నగర పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 24)



ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ 2026 సంవత్సర నూతన డైరీ, క్యాలెండర్ ను ఒంగోలులోని బికే అపార్ట్మెంట్ నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు నివాసంలో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగా సాంబశివరావు ఏపి సిపిడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు పి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ దుర్గాప్రసాద్, రాష్ట్ర అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీలు ఎన్ రమేష్, కే సురేష్, ఎం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ప్రతాప్, జి రమేష్‌రెడ్డి, ఎస్ రమేష్, ఎం వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగులందరూ కష్టపడి పనిచేసి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని గత సంవత్సరంలో తుఫాన్ల సమయంలో అహర్నిశలు కష్టపడి పనిచేసి నిరంతరాయంగా విద్యుత్తు అందించినందుకు విద్యుత్ ఉద్యోగులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రంగ సాంబశివరావు మాట్లాడుతూ ఇంజనీర్ అసిస్టెంట్, జిఆర్ 11, జెసిఎం ను రెగ్యులర్ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రకాశం జిల్లా సూపరిం టెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు, ఒంగోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబుకి నూతన డైరీ, క్యాలెండర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.





## కొండను ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 24)



దోర్నాల మండలంలోని చింతల గ్రామం వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం పై వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి కొండను ఢీకొన్నాడు. ఈ ఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బేస్తవారిపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆంటోనీగా స్థానికులు గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## స్వచ్ఛ రథం ప్రారంభం




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 24)

చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం వారిచే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం గ్రామంలో వ్యర్థములు ప్రతి ఒక్కరు ఇంటి బయట వేయకుండా ఒకచోట ఉంచి ఈ స్వచ్ఛ రథం మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు మీ వద్ద నున్న వస్తువులు ఇచ్చి మీకు కావలసినవి సరుకులు ప్రభుత్వము



వారు నిర్ణయించిన ధరకు పొందవచ్చున్నారు. అనగా ప్లాస్టిక్ పేపర్స్ లోహములు గాజు, పాత బట్టలు ఈవేస్ట్ మొదలుగున్నవి మీ వద్ద నున్న ఇచ్చి మీకు కావలసిన 12 రకముల (కొబ్బరి నూనె, సర్ఫ్ ప్యాకెట్, గోదుమ పిండి, మినపపప్పు, కందిపప్పు కంఫర్ట్, లేస్ ప్యాకెట్, టూత్ పేస్ట్, షాంపో, బ్రష్, పెన్స్, పెన్సిల్స్ సరుకులు పొందవచ్చును. ఈ కార్యక్రమానికి యంపిడిఓ రాఘవేంద్ర అధ్యక్షత వహించగా తహసీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, ముఖ్య అతిధులుగా మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, చీమకుర్తి సహకార సంఘం అద్యక్షులు పూనాటి వెంకటరావు, కార్యక్రమ పర్యవేక్షకులు వజ్జా శ్రీనివాసరావు, డిప్యూటీ యంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

## చెన్నుపాడులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 24)

మండలంలోని చెన్నుపాడు గ్రామంలో శనివారం సర్పంచ్




సారమ్మ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మాట్లాడుతూ ప్రతి కుటుంబం కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతి గ్రామంలో పంచాయతీ పరిధిలో ప్రధాన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు చూడాలని సూచించారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ జరగాలని వీధులు శుభ్రపరచాలని, మురిగినీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యు సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి రవణమ్మ, గ్రామ నాయకులు వెన్నపూస రామిరెడ్డి, రమణారెడ్డి, మాలకొండయ్య, తిరుపాలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బిసి సంక్షేమ బాలికల వసతి గృహ పరిశీలన



(షణ్ముఖ వెలుగు, రేపల్లె, జనవరి 24)

ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుంది బాలికలు అందరు బాగా చదువుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్, బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ మల్లికార్జున తెలిపారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్‌తో కలసి రేపల్లె మండల కేంద్రం నందు ప్రభుత్వ బిసి సంక్షేమ బాలికల వసతి గృహము ను పరిశీలించారు. ముందుగా వసతి గృహం లోని వంట గదిని ఉన్న కోడి గ్రుడ్లు,కూరగాయలను పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారంగా భోజనం హాస్టల్ వార్డెన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ వసతి గృహంలో మంచి భోజనం పెడుతున్నారా బెడ్స్, దుప్పట్లు అందరికీ ఉన్నాయని, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయాని ప్రభుత్వం బాలికల చదువు కోసం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని మీరందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని



బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ, సాధికారత అధికారణీ శివలీల, వార్డెన్ వనిత, అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారి శివనాగేశ్వర్, తహశీల్దార్ యం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.





## బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టేందుకు ప్రజల్లో చైతన్య తేవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 24)



బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మహిళ శిశు సంక్షేమ శాఖ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన “బాల్య వివాహాల విముక్తి రథం” ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. నేను భారతదేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతానంటూ రథంపై జిల్లా కలెక్టర్ తొలి సంతకం చేశారు. బాల్యవివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ చెప్పారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో ఈ రథం 20 రోజులు పర్యటించనుందన్నారు. గ్రామాలలో పర్యటిస్తూ బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తిమంతులను చేద్దాం, బాల్య వివాహాలు అరికడదాం - బాలికలను రక్షిద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, మహిళ శిశు సంక్షేమశాఖ పిడి రాధా మాధవి, డిసిపిఓ పురుషోత్తం, పిఓ కృష్ణ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ కిషోర్, కోఆర్డినేటర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలి




(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జనవరి 24)

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జిల్లాలో నిర్వహించే  స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమంలో బాగంగా శనివారం పర్చూరు మండలం నూతలపాడు గ్రామంలో నియోజకవర్గం ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ లవన్న ఆధ్వర్యంలో స్వర్ణద్ర- స్వచ్ఛంద్ర కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్లను పరిసరాలను పరిశుభ్రపరచి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజల చేత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా



నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ లవన్న మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి వీధుల వెంట వచ్చే పంచాయతీ వాహనంలో వేయాలని ప్రతి ఒక్కరు కూడా చేతులు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రకృతిని పర్యావరణాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్, మండల డెవలప్మెంట్ అధికారులు, నూతలపాడు గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో స్వర్ణాంధ్ర కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 24)

మార్కాపురం ఎంపీడీవో ఏ బాల చెన్నయ్య ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఉన్న పరిసరాలను శుభ్రం చేశారు. దరిమడుగు గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారిని కూడా భాగస్వామ్యం చేయాలని అధికారులకు ఆదేశించారు. పరిసరాలు బాగుంటేనే మనం పరిశుభ్రంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు భాగ్యరేఖ, తదితరులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com